అబ్బో....! ఏం మగాళ్లు!!

# ఇదిఒకమగ ప్రేమర్షి ప్రేమలేఖ



[అచ్చు తప్పులకు అగ్రతాంబూలం అందు కుంటూన్న తెలుగు పత్రికాలోకంలో యిది ప్రేమ లేక. ప్రేంలేఖ. ప్రేతలేఖ. ఎలా అచ్చయినా అభ్యంతరం లేదు.]

...............

నిన్ను ఎలా పిలిచినట్టు వ్రాయాలన్నా నా ప్రేమ వంతట్నీ ఆ మాట తెలియచెప్పలేక పోతోంది. మన భాషాప్రపంచం ఈ మాత్రపు మాటలుకూడా దొరకనంత చిన్నదని యిప్పుడే తెలిసింది.

ఈ సామాన్య కాగితం యిప్పుడు నీ చక్కటి చేతుల్లో, చిక్కటి చూపుల్లో వుంది. నీకు ఇష్టమైతే సినిమాల్లోలాగా ఈ కాగితాన్ని చిటుక్కున ముద్దెట్టుకుని. టక్కున గుండెలకు హత్తుకుంటావు. లేకపోతే గుప్పెట్లో నలిపివేస్తావు. అయినా ఇపైనా ఈ కాగితం ముక్కకుపట్టే ఏ ఒక్క అదృష్టమైనా అందులో వీసమైనా, ఈ ప్రేమపక్షిడికి పడితే బాగుండును. అదే తలుచుకుంటూ మళ్ళీ మళ్ళీ దాన్నే మనస్సులోకి పిలుచుకుంటూ చచ్చేదాకా గడిపివేస్తాను.

ఇంతకాలంగా నీ మీది నా ప్రేమ మనస్సులోనే తుకతుకా, తెకతెకా ఉడికి, చివరకు పొంగి పొర్లి పొయ్యి పాలు అయ్యేటట్టుంటే, "యిక లాభం లేదని" ఈ వుత్తరంలోకి పట్టి, నీకు పంపు కుంటున్నాను.

నీవు నడిచిన దారుల్లో నీ అడుగుల్లో అడుగులు వేసుకుంటూ ఎన్నిసార్లు నడిచానో, నీవు కూర్చుని లేచిపోయిన బెంచీమీద ఎన్నిమార్లు ఎన్నెన్ని ఘంటలు అలాగే కూర్చుండిపోయానో. నీ చీర చెంగు పట్టుకున్న మేకు, ఎన్నిసార్లు ముద్దెట్టుకుని పెదవులనుంచి రక్తం చిందించానో, అవన్నీ వ్రాసి విన్ను విసిగించను.

నేను విన్ను ఇంతయిదిగా ప్రేమిస్తున్న సంగతి నీకు ఒక్కదానికే తెలియదుగాని నీ నా స్నేహితు లందరికీ ఎప్పుడో చెప్పుకుని ఏడ్చుకున్నాను. నీ రూపాన్ని నా మనస్సులోనే కాదు. నీ పేరును కూడా నా పేరు పక్కనే చేర్చి, గోడలు, చెట్లు, విజయవాడ కొండలమీదికి కూడా ఎక్కించాను. అదేమిఖర్మో ! నీవు యింటికీ-కాలేజీకీ మధ్య తల ఎత్తి చూడవు. చూస్తే నీకు ఎప్పుడో తెలిసేది.

మరొక రహస్యం .. నీవు ఏమన్నా, ఏమం టావో తెలియకపోయినా నా ఊహల్లోనూ, కల ల్లోనూ మనం చాలాసార్లు కలిశాం. పిల్లలుకూడా కలిగినట్టుగుర్తు. నువ్వుగానీ, మన ప్రభుత్వంగానీ, అప్పుడే పిల్లలా అని కోపగించుకోవచ్చు. కాని యీ కల్పనల్ని నిజాలుగా చాలా మందికి చెప్పే శాను. ఇప్పుడు నువ్వు కాదంటే చాలా చాలా ఘోరాలు జరుగుతాయి. నా మీద నమ్మకం. జాలీ వున్న వాళ్ళంతా నిన్ను మోసగత్తె వని తిట్టిపోస్తారు. అది నేను భరించ లేను. కొందరు నీ తరపున కొమ్ముకాచి నన్ను కోతల రాయుడు, అబద్ధాలకోరు అంటారు. అలాంటి దుస్థితి నాకు కలగడం, నీవూ ఒప్పుకోవద్దు

ఇది అసంభవం అనవద్దు. మన సినిమాలు చూచి చూచి. యింకా చూడబోయే జనం "యిలా జరగదు" అనరు. ఫస్టుసైట్‌లోనే లవ్‌లు. యిష్టం లేకుండాతగాదాలతో ఆరంభమైన లవ్‌లూ, తల్లి తండ్రి, ఆస్తి, యింకేదో రకం విలన్ చేతుల్లోపడి రెండు గంటలు ఆటంకాలతోనే నడిచినా ఒకసారి లవ్ అన్నతర్వాత చివరకు కలవాల్సిందే. పెళ్ళి కావాల్సిందేతప్పదు. బ్రహ్మకంటేకూడా గట్టిరాత యిది.

డియర్...పోనీ సినిమాలోలాగే - ఆటంకాలూ అవీ రాకముందే ఒక లవ్ డ్యూయెట్‌తో, ఝూం మని తోటలు. ఊటీలూ. అన్నీతిరిగి వచ్చేద్దామా?

నా ఆశ యీ ప్రపంచంకంటేకూడా పెద్దది.. ఎంత జనాభా ఎక్కువైనా భరించేటంత చాలాచాలా పెద్దది.

నీ కడియాల ఝణం ఝణ మోతలలో - (కడి యాలూ, గాజులుకూడా తీసే స్త్రీరి) పోనీ గడియారం టిక్కు టిక్కు మోతలే, స్వర్గ ద్వారపు చిరు గంటల పిలుపుగా తలుచుకుని, పైటలు యింకా వున్నాయి గనుక అవి ఎగురుతూ టపటపామని ఉద్భవించే చిరుగాలిలో నీ స్వర్గాన్ని చేరుకుందా మని నా ఆశ...

ఇప్పుడు స్వర్గం వుందో లేదో గాని, వున్న ప్పుడు అక్కడ పగలూ రాత్రీ, ఆకలి దప్పులూ లేవట. నీవు "ఊఁ" అని నావిష్టీ ప్రేమకి నీ విష్టీ కలిపావంటే...మా యింట్లో లేక మీ యింట్లో కాక అద్దెకొంపలో ఒకగదిని పగలూ రాత్రీ ఆకలీ దప్పులు ఎరగని స్వర్గంగా ఒక్కపూటైనా మార్చే ద్దాం. తర్వాత నరకం అయినా పర్వాలేదు...

ఇంతగా, యిన్నివిధాలుగా చెప్పుకున్న తర్వాత కూడా నీవు నా ప్రేమని కాదన్నావంటే మరు క్షణంలో చచ్చిపోతాను. చచ్చిపోగలను....కాని తీరా నేను చచ్చిపోయాక, నీవు నా శవాన్ని చూచి నిన్ను కొందరు తిట్టే తిట్లు విని, అప్పుడు నీవు నీ మనస్సు మార్చుకుని. నా ప్రేమను అంగీకరించి. నన్ను పెళ్ళాడతానంటే...అప్పుడు మళ్ళీ నేను బ్రతకలేనుగదా !

కనుక...చచ్చిపోవటం కంటే చచ్చినట్టు పడి వుండటం మంచిదిలాగుంది. ఆలోచించి అంగీ కారం తెలియజెయ్యి. కాకపోతే నన్ను ఏంచెయ్య మంటావో నైనా వ్రాయి.

పి. యస్. యీ ఉత్తరం కోసంవస్తే ప్రిన్సి పాల్ గారికి యిస్తావేమోనని సంతకం చెయ్యటం లేదు. దస్తూరి కూడా నాది కాదు...

---

బయటికి వెళ్ళిపోయాడు.

పార్వతికి తన పొదుపు ప్లానంతా భగ్నమై పోయింది. అందరికీ తను చెప్పుకున్న మాటలన్నీ వట్టివై పోయాయి. "ఏంచెయ్యాలి" అడినమాట తప్పిన అతగాణ్ణి వదిలేసి అమ్మగారింటికి వెళ్ళి పోతే- పోనీ నాల్గు రోజులుపాటు వంట చెయ్యడం మానేస్తే ?

అమ్మమ్మో ! హోటలుకి ఖర్చుకాదూ ! అది మాత్రం ఏంకాను. పార్వతి గుండెలు దడ దడ మన్నవి. ఒకసారి తన పొదుపు లిస్టు తెచ్చుకుని చదువుకున్నది. తన తెలివి, తన ప్లాను చిదంబరం మూలంగా భగ్నమయింది.

పార్వతికి బిగ్గరగా ఏడ్వ బుద్ధయింది. కాని ఏడ్వలేదు. పొదుపుల పట్టికవైపు నిట్టూర్చుతూ చూసి మరొక పేజీలో సిగరెట్లతో సహా లిస్టు తయారుచేసి చదివింది. నెల కిరవై రూపాయలు వృధాగా ఖర్చుకావటం - కాబోవటం పార్వతికి కళ్ళ నీళ్లు తెప్పించాయి. చప్పున కళ్ళు తుడుచు కుని "ఈ మొగాళ్ళెప్పుడూ ఇంతే పెళ్ళయేవరకు సిగరెట్లమీద ప్రమాణంచేసి ఆనక పెళ్ళాన్ని లెక్క చెయ్యకుండా సిగరెట్లనే ప్రేమిస్తూ కూర్చుంటారు" అనుకుని చిట్టాని యధాప్రకారం లోపలుంచేసి వంటగదిలోకి దారితీసింది "పాపం-పార్వతి."

❋

---


# శ్రీమతి

స్త్రీల మాసపత్రిక

ఎడిటర్ : డి. కృష్ణకుమారి

## ఏప్రిల్ సంచిక చదివారా?

వనితలకు ప్రియమైన విశేషాలు, కథలు, కార్టూన్లు, జోక్సు వగైరాలతో :

త్రివర్ణ ముఖచిత్రం, 1/8 డెమ్మీ. 128 పేజీలు : వెల : రు. 1.00

ఏజెంట్లు లేనిచోట్ల ఏజెంట్లుకావాలి.

**"శ్రీమతి", స్త్రీల మాసపత్రిక, విజయవాడ - 2.**